
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక
ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 93 | గురువారం 9 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# జగన్.. ఓట్ల కోసం తండ్రికి పూజలు చేస్తాడు





## బతికున్న తల్లికి రావాల్సిన ఆస్తి ఇవ్వకుండా వేధిస్తున్నాడు

## ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం

## బేతంచెర్ల మండలం గుటుపల్లెలో 22ఏ జాబితాలో ఉన్న భూములకు విముక్తి

## రైతు సమస్యలను పరిష్కరించేందుకు తహసీల్దార్ కార్యాలయానికి సీఎం

## బనగానపల్లె సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**(అంకుశం, బనగానపల్లె, జూలై 9):**

ఓట్ల కోసం తండ్రికి పూజలు చేస్తాడు కాని బతికున్న తల్లికి రావాల్సిన ఆస్తి ఇవ్వకుండా వేధిస్తున్నాడని మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో గురువారం సీఎం చంద్రబాబు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలయ్యాయి. నచ్చనివారిని భయపెట్టేందుకు వారి భూముల్ని గత పాలకులు 22ఏ కింద పెట్టేశారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కునేందుకు ప్రయత్నాలు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్లచట్టాన్ని తెచ్చారు. ప్రజల ఆస్తుల్ని కాజేసేలా భయాందోళనలు సృష్టించారు.




ఏపీని ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. విలేజ్ ఇనామ్ భూములను కూడా 22ఏలో పెట్టేశారు. వీటిని 1971 గ్రామాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశాం. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూవివాదాలను పరిష్కరించాం. డోన్ నియోజకవర్గంలో ఉన్న 2,074 ఎకరాల వక్ఫ్ భూముల్ని కూడా 22ఏలో గత పాలకులు పెట్టారు. ఆ భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగించి రైతుల సమస్యల్ని పరిష్కరించాం. బేతంచెర్ల మండలం గుటుపల్లెలో గత పాలకులు 22ఏ జాబితాలో పెట్టిన భూములకు విముక్తి కల్పించాం. ఈ అంశంపై బనగానపల్లె తహసిల్దార్ కార్యాలయంలో ఐజీఆర్ఎస్ వెబ్ సైట్ నుంచి 2074 ఎకరాలను 22ఏ నుంచి తొలగించేలా సీఎం ఆదేశాలు జారీ చేశారు.



# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

## రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం సేకరణ

## పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**(అంకుశం, అమరావతి, జూలై 9):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ వెల్లడించారు. విజయవాడలోని ఓ హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలోనే 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని మంత్రి వెల్లడించారు. రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేయడం చారిత్రక విజయమన్నారు. ఈ ఖరీఫ్ నుంచి రైతు సేవా కేంద్రాల్లోనే గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచడం, రవాణా ఖర్చులను 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి కొత్త సంస్కరణలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తేమ కొలతల్లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఒకే కంపెనీ, ఒకే మోడల్ మాయిశ్చర్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 90 శాతం పని పూర్తైందని, ఖరీఫ్ నాటికి 100 శాతం పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వరి ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను ముందుగానే అప్రమత్తం చేసి, - మిగతా2లో

# విద్యుత్ బస్సులు వచ్చినా ఆర్టీసీ ప్రైవేట్‌పరం కాదు

## విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు

**(అంకుశం, అమరావతి, జూలై 9):**




విద్యుత్ బస్సులు వచ్చినా ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ప్రస్తక్తే లేదని, విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసి ప్రైవేటీకరణ జరుగుతుందన్న ప్రచారం పూర్తిగా నిరాధారమని, సంస్థ ఆస్తులు, డిపోలు, - మిగతా2లో

# ఎస్సీ సబ్ ప్లాన్‌కు రూ. 20,643 కోట్లు

## -- జనవరి లోపు 100 శాతం నిధులు ఖర్చు చేయాలి

## -- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**(అంకుశం, అమరావతి, జూలై 9):**



ఎస్సీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన రూ. 20,643 కోట్ల నిధులను వచ్చే ఏడాది జనవరిలోపు వంద శాతం ఖర్చు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి డివిస్ బీవీ స్వామి అధ్యక్షతన నోడల్ ఏజన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సి సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై చర్చించారు. ఇప్పటివరకు ఎస్సి ప్లాన్ నిధులు ఎంత మేర ఖర్చు చేశారో శాఖల వారీగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు లావణ్య వేణి, మత్స్యశాఖ ఎక్స్ అఫీషియో కమీషనర్ రామ్ శంకర్ నాయక్,స్త్రీ శిశు, వయోవద్ధుల సంక్షేమం శాఖ డైరెక్టర్ యం.వేణు గోపాల్ రెడ్డి,లిడ్ క్యాప్ ఎండి ప్రసన్న వెంకటేశ్,సిడిఎంఏ జి.సంపత్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గల్లంతైన మత్స్యకారుల కోసం

# యుద్ధ ప్రాతిపదికన గాలింపు

- పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ
- రాజకీయ లబ్ధి కోసం మత్స్యకారులను వాడుకోవడం జగన్‌కు తగదు
- వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



# విద్యుత్ బస్సులు వచ్చినా ఆర్టీసీ ప్రైవేట్‌పరం కాదు

-మొదటిపేజీ తరువాయి

భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయబోవడం లేదన్నారు. ఈ విషయంలో ఉద్యోగ సంఘాలతో సంపూర్ణ సంప్రదింపులు కొనసాగిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా వాస్తవాలను మాత్రమే విశ్వసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంపై కొన్ని వర్గాలు, ఉద్యోగ సంఘాలు వ్యక్తం చేస్తున్న సందేహాలు, మీడియాలో వస్తున్న పలు కథనాల నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించడం, పర్యావరణ హితంగా తీర్చిదిద్దడం, ప్రయాణికులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎస్‌ఆర్టీసీని ప్రైవేటీకరిస్తోందని, డిపోలు లేదా సంస్థకు చెందిన ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఏపిఎస్‌ఆర్టీసీకి చెందిన అన్ని భూములు, డిపోలు, భవనాలు, ఇతర స్థిరాస్తులు యథావిధిగా ఏపిఎస్‌ఆర్టీసీ యాజమాన్యంలోనే కొనసాగుతాయని




తెలిపారు. విద్యుత్ బస్సులను సరఫరా చేసే సంస్థలకు కేవలం ఒప్పంద కాలంలో సేవల నిర్వహణకు అవసరమైన మేరకు మాత్రమే సంస్థ ప్రాంగణాలను వినియోగించుకునే అనుమతి ఇస్తున్నామని, ఎలాంటి లీజు, యాజమాన్య బదిలీ లేదా ఆస్తుల బదిలీ జరగదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏపిఎస్‌ఆర్టీసీలో సుమారు 26 శాతం డీజిల్ బస్సులు హైర్ విధానంలో నడుస్తుండగా, మిగిలిన 74 శాతం బస్సులు సంస్థకు చెందినవేనని తెలిపారు. ఇదే విధానంలో విద్యుత్ బస్సులను కూడా హైర్ ప్రాతిపదికన నడపడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలో 750 విద్యుత్ బస్సులను 11 పట్టణాల్లో ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రంహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు.. మదుపర్ల సంపద రూ.8 లక్షల కోట్లు మాయం!

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కుప్పకూలాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక్క ప్రకటనతో సూచీలు అమాంతం పతనమయ్యాయి. ఈ అనూహ్య పరిణామాలతో దాదాపు రూ.8 లక్షల కోట్ల మేర మదుపర్ల సంపద ఆవిరైంది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1600 పాయింట్లకు పైగా దిగజారగా.. నిఫ్టీ 24 వేల మార్క్‌ను కోల్పోయింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఉదయం సూచీలు నష్టాలతోనే ప్రారంభమయ్యాయి. క్రితం ముగింపు (78,180) తో పోలిస్తే దాదాపు 400 పాయింట్ల నష్టంతో 77,816 వద్ద సెన్సెక్స్ నేడు ట్రేడింగ్‌ను ప్రారంభించింది. మధ్యాహ్నం వరకు ఒడుదొడుకులతోనే సాగిన సూచీ.. ఆ తర్వాత కుప్పకూలింది. ఇరాన్‌తో సీజ్‌ఫైర్ ముగిసిందంటూ ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్ల బ్లడ్‌బాత్‌కు దారితీసింది. కేవలం 30 నిమిషాల్లోనే సెన్సెక్స్ 1000 పాయింట్లు తగ్గింది. ఒక దశలో 1800 పాయింట్లకుపైగా పతనమైన సూచీ.. మార్కెట్ ముగిసే సమయానికి 1677.12 పాయింట్లు క్షీణించి 76,503.60 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 516.65 పాయింట్ల నష్టంతో 23,882.05 వద్ద ముగిసింది. దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టపోయాయి. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, మారుతి సుజుకీ, హిందుస్థాన్ యునీలివర్ షేర్లు భారీగా పడిపోయాయి. ఓఎన్జీసీ, హిందాల్కో ఇండస్ట్రీస్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో స్వల్పంగా లాభపడ్డాయి. జియో ఫైనాన్షియల్ షేరు 12 శాతం మేర కుంగింది. అమెరికా,



ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం మధ్యాహ్నం ట్రంప్ స్పందిస్తూ.. టెహ్రాన్‌తో కాల్పుల విరమణ ముగిసిందని ప్రకటించారు. ఆ దేశంతో చర్చలు జరపడం కూడా వృథా అని పేర్కొన్నారు. దాంతో మళ్లీ యుద్ధభయాలు నెలకొన్నాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర ఆరు శాతం పెరిగి 78.56 డాలర్లకు చేరింది. రూపాయి విలువ మరింత క్షీణించింది.

# అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మళ్లీ తారాస్థాయికి.. భగ్గుమన్న ముడిచమురు ధరలు

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారాస్థాయికి చేరాయి. దాంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇక ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేయడంతో ఇవాళ చమురు ధరలు ఆరు శాతానికిపైగా ఎగబాకాయి. పశ్చిమాసియా నుంచి ఇంధన సరఫరాపై నెలకొన్న ఆందోళనలే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 6.52 శాతం (4.69 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు దాదాపు 80 డాలర్ల వద్దకు చేరింది. అదేవిధంగా అమెరికా బెంచ్‌మార్క్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర కూడా 6 శాతం (4.85 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు 75 డాలర్ల సమీపంలో ట్రేడయ్యింది. ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ తన కథనంలో ఈ వివరాలను వెల్లడించింది. టర్కీలోని అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతిగా తమ సైన్యం రాత్రికిరాత్రి ఇరాన్‌పై కొత్త దాడులు చేసిందని ఆయన తెలిపారు. "నా వరకు ఇరాన్‌తో ఒప్పందం ముగిసిపోయింది. వాళ్లతో ఇకపై చర్చలు జరపను. వాళ్లు రోగగ్రస్తులు, హింసావాదులు. అణుబాంబు దొరికితే దాన్ని వాడటానికి కూడా వెనుకాడరు. వాళ్లతో చర్చలు జరపడం అంటే సమయం వృథా




చేసుకోవడమే. వాళ్లు అబద్ధాల కోరులు" అంటూ ఇరాన్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ పరిణామం భారత మార్కెట్లపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. ముడి చమురు ధరల పెరుగుదలతో మధ్యాహ్నం 3 గంటల సమయానికి సెన్సెక్స్ 1,900 పాయింట్లు (2 శాతానికి పైగా) నష్టపోయి 76,259 వద్ద ట్రేడ్ అయింది. నిఫ్టీ కూడా దాదాపు 600 పాయింట్లు పతనమై 23,805 వద్ద నిలిచింది.

# విజింజం పోర్టులో అదానీ వాటా విక్రయంపై కమిటీ

దేశీయ నౌకాయాన రంగంలో వ్యూహాత్మకమైన విజింజం అంతర్జాతీయ పోర్టులో అదానీ గ్రూప్ తన 49 శాతం వాటాను ఉపసంహరించుకోవాలని భావిస్తున్న తరుణంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రతిపాదిత వాటా విక్రయం వల్ల రాష్ట్ర ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై సమగ్రంగా అధ్యయనం చేసేందుకు కేరళ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వీడీ సతీశన్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

**రాష్ట్ర ప్రయోజనాలే పరమావధి**

కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి సతీశన్ విలేకరులతో మాట్లాడారు. విజింజం పోర్టు కేరళ ఆర్థిక ప్రగతికి కీలకమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి నిర్ణయాన్నీ ప్రభుత్వం తీసుకోబోదని ఆయన స్పష్టం చేశారు. మీడియాలో కథనాలు వచ్చేంత వరకు అదానీ గ్రూప్ తలపెట్టిన ఈ వాటా బదిలీ వ్యవహారం తమ ప్రభుత్వ దృష్టికి రాలేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ షిప్పింగ్ దిగ్గజం ఎంఎస్‌సీ గ్రూప్‌తో అదానీ సంస్థ దాదాపు ఏడాది కాలంగా ఈ వ్యవహారంపై చర్చలు జరుపుతోందనే నిజాన్ని ప్రభుత్వం ఆ తర్వాతే గుర్తించిందని ఆయన వెల్లడించారు. 'వాటా బదిలీకి సంబంధించిన ప్రతిపాదనను అదానీ గ్రూప్ సెబీకి సమర్పించిన రోజే.. ముందస్తుగా రాష్ట్రానికి సమాచారం ఇవ్వకపోవడంపై అసంతృప్తిని తీవ్రంగా వ్యక్తం చేశాం. ఆ తర్వాతే కన్సెషన్ ఒప్పంద నిబంధనల ప్రకారం వాటా బదిలీకి ముందస్తు అనుమతి ఇవ్వాలని కోరుతూ అదానీ గ్రూప్ అధికారికంగా ప్రభుత్వం వద్దకు వచ్చింది' అని ముఖ్యమంత్రి అన్నారు.

**గుత్తాధిపత్యం అసాధ్యం**

విపక్ష నేత పినరయి విజయన్ చేస్తున్న విమర్శలను ముఖ్యమంత్రి పూర్తిగా కొట్టిపారేశారు. విజయన్ అసలు కన్సెషన్ అగ్రిమెంట్ (రాయితీ ఒప్పందం) చదవకుండానే గుడ్డిగా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ డీల్ వల్ల ఎమ్మెస్సీ గ్రూప్ గుత్తాధిపత్యం ఏర్పడుతుందన్న వాదనలో వాస్తవం లేదన్నారు. ఏ ఒక్క సంస్థా దీనిపై పూర్తి ఆధిపత్యం చలాయించలేదని సీఎం స్పష్టం చేశారు.

**కేంద్ర అనుమతులు వస్తేనే డీల్ పూర్తి!**

ప్రస్తుతానికి వాటా బదిలీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని, కాబట్టి రాయితీ ఒప్పందాన్ని అదానీ గ్రూప్ ఉల్లంఘించిందని చెప్పలేమని సీఎం వివరించారు. ఈ లావాదేవీ ముగియాలంటే కేవలం రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మాత్రమే సరిపోదని.. దీనికి అనేక రకాల భద్రతా, వ్యూహాత్మక కోణాలు ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.

## జూలై 10న చంద్రగిరిలో వైభవంగా శ్రీ మహాలక్ష్మీ దీప పూజ

భక్తుల కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు -- టిటిడి జేఈవో డా. ఎ. శరత్



**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 9** సాయంత్రం 6 గంటలకు ప్రారంభం... ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చంద్రగిరి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ ప్రాంగణంలో జూలై 10వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న శ్రీ మహాలక్ష్మీ దీప పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవం గా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని టిటిడి జేఈవో డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆలయ ప్రాంగణంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, దీపపూజలో పాల్గొనే వేలాది మంది భక్తుల కోసం విశాలమైన షెడ్లు, మ్యాట్లు, దీపారాధన సామగ్రి, అన్నప్రసాద పంపిణీ కేంద్రాలు, తాగునీటి సౌకర్యం, ఎల్ఈడీ స్క్రీన్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణకు అదనపు సిబ్బంది తదితర సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. అలాగే టీటీడీ ఎలక్ట్రికల్, గార్డెన్ విభాగాలు ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలు, సుందర పుష్పాలంకరణలతో దివ్యంగా అలంకరించాలని, భక్తుల్లో ఆధ్యాత్మిక భావనలను మరింతగా పెంపొందించేలా పవిత్ర వాతావరణాన్ని సృష్టించాలని సూచించారు. ఈ మహోత్సవాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు జేఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, విజీవో గిరిధర్, డీఈ శ్రీమతి సరస్వతి, పలు శాఖల అధికారులు, ఎస్వీబీసీ అధికారులు పాల్గొన్నారు.

## హిందూపూర్ లో ఎస్ఐఆర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు




**అంకుశం ప్రతినిధిహిందూపూర్ , జూలై 09:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపూర్ మున్సిపల్ కార్యాలయం లో ఎస్ఐఆర్ (ాׅ×=) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హిందూపూర్ కి సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఎస్ఐఆర్ నమోదు ఫారాలను కంప్యూటరీకరిస్తున్న తీరును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... ఎన్నికల విభాగానికి సంబంధించిన ఈ డిజిటలైజేషన్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి చిన్నపాటి పొరపాట్లకు తావుండకూడదని స్పష్టం చేశారు. కంప్యూటర్లలో డేటాను నమోదు చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా, ఖచ్చితత్వంతో వ్యవహరించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన కాలపరిమితి లోగా, పూర్తి నాణ్యతతో ఈ ప్రక్రియను ముగించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ డిజిటలైజేషన్ పనులను సంబంధిత ఉన్నతాధికారులు నిరంతరం క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, సిబ్బందికి తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్నికల విధుల్లో ఎక్కడైనా, ఎవరిదైనా అలసత్వం లేదా నిర్లక్ష్యం కనిపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ మున్సిపల్ కమీషనర్ , తహసిల్దార్ , స్థానిక ఎంపీడీఓతో పాటు ఎన్నికల విభాగపు సూపర్ వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

-మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తలు, రైతు సంఘాలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఆచార్య ఎన్జీ రంగా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ సత్యన్నారాయణ మాట్లాడుతూ... వేసే పంట రకాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అదేవిధంగా ఇప్పుడు పండిస్తున్న వరి ధాన్యాలు మేలు రకానికి చెందడంతోపాటు అధిక దిగుబడిని ఇచ్చేవిగా ఉన్నాయన్నారు. కష్ణా, గోదావారి డెల్టా ప్రాంతాల్లో ఎల్ నినో ప్రభావం ఉండకపోవచ్చని, వేరే ప్రాంతాల్లో దీని ప్రభావం ఉండవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. కన్నబాబు, సివిల్ సప్లైస్ కమిషనర్ ఢిల్లీ రావు, ఎఫ్‌సీఐ జనరల్ మేనేజర్ (రీజినల్ ఆఫీస్ ఏపీ) విజయ్ కుమార్ యాదవ్, డైరెక్టర్ ఆఫ్ సివిల్ సప్లైస్ నుపూరు అజయ్ కుమార్, కృష్ణా జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్, వెస్ట్ గోదావరి జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నెల్లూరు జాయింట్ కలెక్టర్ ఎమ్. వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన మత్స్యకారుల కోసం యుద్ధ ప్రాతిపదికన గాలింపు

(అంకుశం, అమరావతి, జూలై 9): మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, ఇతర పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించి బాధిత కుటుంబాలకు న్యాయం చేసిందని తెలిపారు. అలాంటి పరిస్థితులు సష్టించిన జగన్ ఇప్పుడు మత్స్యకారుల గురించి మాట్లాడటం, తన సొంత పత్రికలో తప్పుడు రాతలు రాయించడం విడ్డూరంగా ఉందని, విమర్శలు చేసే ముందు తన ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. మత్స్యకారుల సంక్షేమం పేరుతో ప్రచారం చేసుకున్న మాజీ సియం జగన్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న 63 ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్‌లకు సంబంధించిన రూ.3.15 కోట్లను 2024 జూలై 8న విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేశామని చెప్పారు. అలాగే ప్రభుత్వం లో పెండింగ్‌లో ఉన్న రూ.9.90 కోట్ల డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2024 జూన్ నెలలో విడుదల చేసి మత్స్యకారులకు అందించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటూ తగిన న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం లాగా ఎటువంటి వైఫల్యాలు లేకుండా వారికి సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన విస్తత గాలింపు చర్యలు చేపట్టిందన్నారు.

# ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యం-ఎమ్మెల్యే వేగుళ్ళ

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికిశంకు స్థాపన లో ఎమ్మెల్యే

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 09:** మండపేట పట్టణం లోని ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన సురక్షితమైన త్రాగునీటి నీ అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట వాటర్ వర్క్స్ లో 24 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సమగ్ర రక్షిత మంచినీటి పథకం పనులకు ఎమ్మెల్యే వేగుళ్ళ భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ, మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి, బీజేపీ నాయకులు కోటిపల్లి సాయి రామ్, కోన సత్యనారాయణ లతో కలిసి ఎమ్మెల్యే వేగుళ్ళ కొబ్బరి కాయ కొట్టి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మనం మండపేట వినియోగించే భూగర్భ జలాలు కంటే గోదావరి నది ద్వారా వచ్చే నీరు 100 రెట్లు విలువైనదని పేర్కొన్నారు. గోదావరి నీటిని శుద్ధి చేసి తాగడం ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. ప్రకృతి సిద్ధంగా అడవులను దాటుకుంటూ వచ్చే నీటిలో విలువైన ఖనిజ లవణాలు ఉంటాయనే విషయం శాస్త్రవేత్తలే నిర్ధారించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు మండపేట వాటర్ వర్క్స్ కు చేరుకుంటాయన్నారు. ఇక్కడ నుండి శుద్ధి చేసిన నీటిని పట్టణం లో ఉన్న అన్ని నీటి ట్యాంక్ లకు పంపించడం జరుగుతుందన్నారు. భవిష్యత్ లో



ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన నాణ్యమైన మంచినీటిని అందించనున్నట్లు చెప్పారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పవన్ కల్యాణ్ ఢిల్లీ లో తన పరపతి ఉపయోగించి పంచాయతీ రాజ్ శాఖ నిధులు మంజూరుకు విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, బీజేపీ నాయకులు గొడవర్తి రామచంద్రరావు, సొసైటీ అధ్యక్షులు కుక్కల రామారావు, గడి రాంబాబు, సిరింగి ఈశ్వరరావు, పిల్లి గణేశ్వరరావు, పెందుర్తి ప్రదీప్, మండపేట మండల టీడీపీ అధ్యక్షులు కర్రి తాతరావు, నల్లి రోజారాణి, బోళ్ల అమ్మిరాజు, పాలచర్ల శిరీష్,మున్సిపల్ కమీషనర్ టి.వి. రంగారావు, డి.ఇ శ్రీనివాస్, ఎ.ఇ అనూష, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో కొత్త పరిశ్రమలు, హార్టికల్చర్ హాబ్‌గా మారుతోంది.

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

అంకుశం న్యూస్ నంద్యాల్ జులై 9 నంద్యాల జిల్లా బనగానపల్లెలో గురువారం మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సీఎం సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఒకప్పుడు కరవు, వలసలు, సాగునీటి కొరతతో గుర్తింపు పొందిన రాయలసీమ నేడు నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయం, పారిశ్రామికీకరణతో కొత్త దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాయలసీమ అపార అవకాశాలు కలిగిన ప్రాంతమని, ఉద్యానవన పంటలు, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ రంగాల అభివృద్ధికి అనువైన ప్రాంతంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాయలసీమను దేశంలోనే ప్రముఖ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ఉద్యానవన పంటల సాగులో గణనీయమైన భాగం రాయలసీమలోనే సాగు అవుతోందని, దీని ద్వారా సుమారు ఆరు లక్షల మంది రైతులు ప్రత్యక్షంగా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. విలువ ఆధారిత వ్యవసాయం, కోల్డ్‌చైన్ మౌలిక సదుపాయాలు, ఆహార ప్రాసెసింగ్



పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పారదర్శకమైన, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. దీంతో దేశీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని, ఫలితంగా కొత్త పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాయలసీమ ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో మరింత ముందంజలో నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు.

## ఎస్ఐఆర్ ను త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అంకుశం న్యూస్అనంతపురం, జులై 09 :** న్యూఢిల్లీ నుంచి గురువారం సాయంత్రం ఎస్ఐఆర్ (రా×=, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్ యాదవ్, అన్ని జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలెక్షన్ కమీషనర్ డా.పవన్ కుమార్ శర్మ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ను త్వరితగతిన పూర్తి చేయాలని, వచ్చే మూడు రోజులపాటు క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ను వేగంగా చేయించాలన్నారు. వచ్చే 12వ తేదీ నాటికి ఎస్ఐఆర్ ను పూర్తి స్థాయిలో చేసేలా చూడాలన్నారు. ఇందులో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ కు సంబంధించి జిల్లాలో 70 శాతం దాటిన బిఎల్ఓలు వారి పరిధిలోని రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఏ)లతో శుక్రవారం సమావేశం నిర్వహించాలని, ఆప్సెంట్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓట్ల జాబితాను బిఎల్ఏలకు అందజేసి అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుసుకోవాలని ఆదేశించారు. సంబంధిత ఈఆర్ఓలు రోజు బిఎల్ఓల అటెండెన్స్ పై మానిటర్ చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై వచ్చే శనివారం, ఆదివారం స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, ఇంచార్జి ఆర్డీఓ రామ్మోహన్, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మల్లికార్జున రెడ్డి, రమేష్ రెడ్డి, కిరణ్మయి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు.

## విజయవాడ లో ధర్మవరం బీజేపీ పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర శేఖర్ జన్మదిన వేడుకలు

**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 9** సచివాలయంలో మంత్రి సత్య కుమార్ సమక్షంలో ధర్మవరం పట్టణ దీజేపీ అధ్యక్షులు శ్రీ జింకా చంద్రశేఖర్ గారి జన్మదిన వేడుకలను విజయవాడ సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు విచ్చేసి జింకా చంద్రశేఖర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ, జింకా చంద్రశేఖర్ గారు పార్టీ కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని, యువ నాయకుడిగా ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీజేపీ నాయకులు,రాష్ట్ర చేనేత నేత గిర్రాజు నాగేష్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.



## జూలై 17న టీటీడీ స్థానిక ఆలయాల్లో వైభవంగా ఆణివార ఆస్థానం

**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 9** టీటీడీ ఆధ్వర్యంలోని తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండరామస్వామివారి ఆలయాల్లో జూలై 17న ఆణివార ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించనున్నారు. ఆణిమాసం చివరి రోజున నిర్వహించే ఈ విశిష్ట కొలువును ఆణివార ఆస్థానంగా పిలుస్తారు. మహంతుల కాలంలో దేవస్థాన పరిపాలన, ఆదాయ-వ్యయ లెక్కలు, నిల్వలు ప్రారంభమయ్యే పర్వదినంగా దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు బంగారు వాకిలి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీ పుండరీకవల్లి అమ్మవారి ఆలయం నుంచి నూతన వస్త్రాలను విమాన ప్రదక్షిణగా తీసుకొచ్చి స్వామివారికి సమర్పిస్తారు. శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు గరుడాళ్వార్ ఎదురుగా శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవమూర్తులకు ఆస్థానం నిర్వహిస్తారు. అనంతరం నూతన వస్త్రాలను విమాన ప్రదక్షిణగా తీసుకొచ్చి మూలవిరాట్టు, ఉత్సవమూర్తులకు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల జీయర్ స్వాములు, ఆలయ అధికారులు పాల్గొంటారు.

## ఎస్ఐఆర్ ను త్వరితగతిన పూర్తి చేయాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అంకుశం న్యూస్అనంతపురం, జులై 09 :** న్యూఢిల్లీ నుంచి గురువారం సాయంత్రం ఎస్ఐఆర్ (రా×=, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్ యాదవ్, అన్ని జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలెక్షన్ కమీషనర్ డా.పవన్ కుమార్ శర్మ సమీక్ష నిర్వహించారు. - అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ను త్వరితగతిన పూర్తి చేయాలని, వచ్చే మూడు రోజులపాటు క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ను వేగంగా చేయించాలన్నారు. వచ్చే 12వ తేదీ నాటికి ఎస్ఐఆర్ ను పూర్తి స్థాయిలో చేసేలా చూడాలన్నారు. ఇందులో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ కు సంబంధించి జిల్లాలో 70 శాతం దాటిన బిఎల్ఓలు వారి పరిధిలోని రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఏ)లతో శుక్రవారం సమావేశం నిర్వహించాలని, ఆప్సెంట్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓట్ల జాబితాను బిఎల్ఏలకు అందజేసి అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుసుకోవాలని ఆదేశించారు. సంబంధిత ఈఆర్ఓలు రోజు బిఎల్ఓల అటెండెన్స్ పై మానిటర్ చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై వచ్చే శనివారం, ఆదివారం స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, ఇంచార్జి ఆర్డీఓ రామ్మోహన్, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మల్లికార్జున రెడ్డి, రమేష్ రెడ్డి, కిరణ్మయి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు.

## మానవతా సంస్థ వారిచే ఉచిత హోమియో వైద్య శిబిరం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 09:** అనపర్తి శేషగిరిరావుపేట సాయిబాబా మందిరంలో లొల్ల గ్రామానికి చెందిన అల్లూరి శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వ మానవతా సంస్థ వారిచే ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతినెలా రెండో గురువారం అనపర్తి సాయి మందిరంలో హోమియో వైద్యురాలు డా.కె భవాని రోగులను పరీక్షించి తగులు సూచనలు ఇచ్చి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో మేడపాటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఈ హోమియో వైద్య శిబిరం ప్రతినెల రెండో గురువారం ఉంటుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో చింతా ప్రకాష్ రెడ్డి,ఈశ్వర శర్మ రెడ్డి, సతీష్, హోమియో సిబ్బంది, ఎస్.కె అసూదిల్లా, ఎస్.కె విజేత పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యేసత్యానందరావు, జనసేన ఇన్చార్జి బండారు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 09:** ఆలమూరు మండలం మూలస్థానంలో గ్రామస్తుల విరాళాలతో నిర్మించిన శ్రీ ఉమామూలేశ్వర స్వామి బస్ షెల్టర్ ను గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. బస్సు షెల్టర్ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను ఆయన అభినందించారు. ఈ బస్సు షెల్టర్ ప్రయాణికులందరికీ మరీ ముఖ్యంగా మహిళలు, విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాజపా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మోర్చ సోషియల్ మీడియా కో కన్వీనర్ గా జయరాములు నియామకం



**అంకుశం న్యూస్,కదిరి, జూలై:9:** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య మార్గదర్శకత్వంలో,బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ నాయకత్వంలో,రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ సమన్వయంతో,బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ రాష్ట్ర కమిటీలో వివిధ కీలక పదవులకు సంస్థా గత నియామకాలను ప్రకటించారు.ఇందులో భాగంగా సత్య సాయి జిల్లా కదిరి నియోజక వర్గానికి చెందిన దోరణాల జయరాములు ను రాష్ట్ర ఎస్సి మోర్చ అధ్యక్షులు రాష్ట్ర సోషియల్ మీడియా కో కన్వీనర్ గా నియమించారు.అందులో బాగంగా జయరాములు మాట్లాడుతూ ఓ చిన్న మారుమూల గ్రామంలో ఉన్న నన్ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాధ్యత ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.కార్యకర్తను గుర్తించటంలో కేవలం బిజేపీకే సాధ్యం అన్నారు.అంతే కాకుండా గతంలో కదిరి నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా,జిల్లా మీడియా కన్వినర్,సోషియల్ మీడియా కన్వీనర్,సమాచార చట్ట హక్కు కన్వీనర్ ఇలా పార్టీ ఇచ్చిన బాధ్యతలను తన శక్తి మేరకు పార్టీ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను గుర్తించి నా మీద నమ్మకంతో నాకు రాష్ట్ర బాధ్యతను కల్పించిన సురేష్ కి ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఈ బాధ్యత రావడానికి కృషి చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్,రాష్ట్ర నాయకులు చంద్ర మౌళి,జాతీయ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్,మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థ సారథి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ రాజు,జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి,ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్,శాంత కుమార్,కు ధన్యావాదాలు తెలిపారు.

## రైతులకు పంటల బీమా శ్రీరామరక్ష.. గడువులోగా ప్రీమియం చెల్లించాలి: ఏఓ కృష్ణచైతన్య పిలుపు



**రాప్తాడు అంకుశం న్యూస్ జులై 9** ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించి అమలులో ఉన్న పంటల బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణచైతన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద రైతులు తమ పంటలను బీమా చేసుకోవచ్చన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అనావృష్టి, అధిక వర్షాలు, తుఫానులు, వడగండ్ల వాన తదితర కారణాలతో పంటలకు నష్టం సంభవించినప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి జూన్ 15 వరకు పంట రుణాలు పొందిన రైతులు బీమా పరిధిలోకి వస్తారని, రుణం పొందని రైతులు స్వచ్ఛందంగా బీమా నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులు ఈ నెల 15వ తేదీలోపు, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ఈ నెల 31వ తేదీలోపు ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. పీ.ఎం.ఎఫ్.బి.వై కింద రైతు వాటా ప్రీమియం (ఎకరానికి), వేరుశనగ రూ. 640, పత్తి రూ.1,140,దానిమ్మ రూ.3,750, చీనీ రూ.2,750, టమోటా రూ.1,600 అరటి రూ.3, ఆర్.డబ్ల్యూ.బి .సి.ఐ.ఎస్ కింద రైతు వాటా ప్రీమియం ఎకరానికి కంది రూ.80, వరి రూ.164, జొన్న రూ.84, మొక్కజొన్న రూ. 132, అముదం రూ.80, ఎండుమిరప రూ. 576 ఉంటుందన్నారు. అర్హులైన రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, భూ సంబంధిత పత్రాలతో సమీప బ్యాంకులు లేదా మీ సేవా కేంద్రాలను సంప్రదించి పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని కృష్ణ చైతన్య సూచించారు.

